Moms in Prayer INTERNATIONAL
మామ్స్ ఇన్ ప్రేయర్

# విధానాలు

**మామ్స్ ఇన్ ప్రేయర్ ఇంటర్నేషనల్ విధానాలకు కట్టుబడి ఉండడానికి ప్రతి గ్రూపు బాధ్యత వహించాలి. ఈ విధానాలు ఇచ్ఛాపూర్వకమైనవి కాదు**

1. ఏ వ్యక్తిఅయినా, గ్రూప్ అయినా ఈ విధానాలకు మరియు విశ్వాసము యొక్క వివరణకు కట్టుబడి ఉండక పోయినట్లయితే వారికి ఈ పరిచర్య యొక్క పేరును గాని లేదా లోగోను గాని ఉపయోగించే హక్కు ఉండదు. వారు మామ్స్ ఇన్ ప్రేయర్ కు ఏ విధముగాను ప్రాతినిధ్యం వహించకూడదు.
2. మామ్స్ ఇన్ ప్రేయర్, ఇతరుల సహాయ సహకారాలను కోరుకోడానికి నియమించిన ఒక గ్రూపు కాదు. ఉద్దేశ్యము ఎంత ప్రాముఖ్యమైనప్పటికిని, బయటి రాజకీయ మరియు సామాజిక సమస్యలలో పాల్గొనడం అనేది వ్యక్తిగత ప్రాతిపదికన మాత్రమే చేయాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ మామ్స్ ఇన్ ప్రేయర్ అనే పేరు బయటి సమస్యలతో కలిపి ఉపయోగించకూడదు.
3. ఈ పరిచర్యకు గోప్యత చిత్తశుద్ధిని కలిగిస్తుంది.కాబట్టి ఖచ్చితంగా అన్ని ప్రార్ధనావసరతలు గోప్యంగా ఉంచబడాలి.
4. మామ్స్ ఇన్ ప్రేయర్ ఇంటర్నేషనల్ గ్రూప్స్ ప్రభుత్వ పాఠశాల ఆవరణాలలో తమ సమావేశాలను నిర్వహించకూడదు. మేము పాఠశాలల కొరకు ప్రార్థిస్తాము కానీ పాఠశాలలో కాదు.
5. మామ్స్ ఇన్ ప్రేయర్ ఇంటర్నేషనల్ గ్రూప్స్ వారి యొక్క ప్రార్ధనా అవసరతలను అభ్యర్థించకూడదు లేదా ఏదైనా ప్రభుత్వ పాఠశాలలలో ప్రార్ధన అవసరత కొరకు నియమించబడిన పెట్టెను ఉంచకూడదు.
6. మామ్స్ ఇన్ ప్రేయర్ ఇంటర్నేషనల్ గ్రూప్స్ సభ్యత్వం అభ్యర్థించుటకు ప్రభుత్వ పాఠశాలలను ఉపయోగించకూడదు.
7. మామ్స్ ఇన్ ప్రేయర్ పేరును లేదా చిహ్నాన్ని ( లోగోను ) అనధికారికంగాఉపయోగించడం నిషేదించబడినది. ఇది పరిచర్య యొక్క ప్రత్యేకమైన గుర్తు. దానిని ఉపయోగించడం కొరకు మామ్స్ ఇన్ ప్రేయర్ ప్రధాన కార్యాలము నుండి ప్రత్యేకమైన మరియు లిఖిత పూర్వకమైన అనుమతి అవసరము.
8. గ్రూపు జాబితాలు మామ్స్ ఇన్ ప్రేయర్ ఇంటర్నేషనల్ ఉపయోగం కోసమే. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని ఏ ఇతర వ్యక్తిగత సంస్థ, వ్యాపారం లేదా బయటి గ్రూపులో ఉపయోగించకూడదు, రుణం ఇవ్వకూడదు లేదా భాగస్వామ్యం చేయకూడదు.
9. ఏ విధమైన ప్రకటనను పత్రికలోనూ లేదా పత్రిక పైన వేయకూడదు.
10. దేవునితో సంభాషిస్తూ ఏకీభవించి ప్రార్థించుట కొరకు మరియు ప్రార్ధనలోని నాలుగు విధానాలను అమలు చేయటానికి, మామ్స్ ఇన్ ప్రేయర్ ప్రార్ధన సమయంలో వివిధ సంఘాలలో ఆచరించే ఆధ్యాత్మిక పద్ధతులకు మేము దూరంగా ఉంటాము. భాషలతో మాట్లాడటం మరియు ఇతర ప్రార్ధనా విధానాలను సహితం ఇది ఇతరులు వ్యాఖ్యానించకుండా పరిగణలోనికి తీసుకోబడింది. ప్రతి స్త్రీ ప్రార్థనలో పాల్గొనుటకు సాధ్యపడేలా మేము భిన్నత్వంలోని ఏకత్వాన్ని గౌరవిస్తాము.
11. మామ్స్ ఇన్ ప్రేయర్ ఇంటర్నేషనల్ గ్రూప్స్ ఒకరితో ఒకరు ముచ్చటించుకోవడం కాని లేదా విమర్శనాత్మకమైన సంభాషనలో పాల్గొనడం కాని ఉండకూడదు. దానికి బదులుగా ఇతరుల పట్ల దైవభక్తితో, దయగల ఆత్మను కలిగి ఉండాలి.
12. మామ్స్ ఇన్ ప్రేయర్ బైబిల్ సూచించిన వివాహాన్ని అనగా ఒక్క పురుషుడు మరియు ఒక్క స్త్రీ మధ్య నిబంధనతో కూడిన సంబంధాన్ని విశ్వసిస్తుంది.
13. మామ్స్ ఇన్ ప్రేయర్ ప్రత్యేకంగా మహిళలకు మాత్రమే.